క్లుప్తంగా

'ఎఫ్ఏపై దాడి చేసిన వారిని శిక్షించాలి'

కడెం: సోన్ మండలం సాకెర గ్రామసభలో ఈనెల 23న ఫీల్డ్ అసిస్టెంట్ నెన్నెల శ్రీనివాస్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని కడెం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆత్మీయ భరోసా పథకంలో తమ పేర్లు రాలేదని గ్రామానికి చెందిన వెంకటనర్సయ్య, సుంచు రవి, సింగరి నవీన్.. ఎఫ్ఏపై దాడి చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏపీవో జయదేవ్, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

పల్సి యువకుడికి ఏఈ కొలువు



రోషన్

కుభీర్: మండలంలోని పల్సి గ్రామానికి చెందిన లాలాజీ రోషన్ నీటిపారుదల శాఖలో ఏఈ(అసిస్టెంట్ ఇంజినీరు)ఉద్యోగం సాధించారు. నిరుపేద కుటుంబమైనా అతడి తల్లిదండ్రులు లక్ష్మీ–గజ్జారాం కష్టపడి కొడుకును చదివించారు. పదో తరగతి వరకు పల్సి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. నిజామాబాద్‌లో పాలిటెక్నిక్, మల్లారెడ్డి కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఈసందర్భంగా అతడిని పలువురు అభినందించారు.

మాక్ పోలింగ్



ఓటు వేస్తున్న విద్యార్థులు

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. 80 మంది ఇంటర్ విద్యార్థులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి పూజిత, వర్షిణి, పోశెట్టి పోటీపడగా.. పోశెట్టి గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ గౌతమ్ తెలిపారు. అధ్యాపకులు శ్రీనివాస్, విఠల్, చిన్నయ్య, వినోద్‌కుమార్, మహేందర్, ప్రమీల, నవీన్, సాయినాథ్, హరీశ్ ఉన్నారు.

సౌండ్ సిస్టం విరాళం

సారంగపూర్: మండలంలోని కొట్టె(బి) గ్రామ వ్యాపారి కరుణాకర్‌రెడ్డి రూ.30వేల విలువైన సౌండ్‌సిస్టంను శనివారం జామ్ ఉన్నత పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు.. కరుణాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విలాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పత్రాలు వెంట ఉంచుకోవాలి



వివరాలు పరిశీలిస్తున్న ఏఎస్పీ రాజేశ్‌మీనా

నిర్మల్‌రూరల్: వాహనదారులు విధిగా తమ వెంట అన్నిరకాల పత్రాలు ఉంచుకోవాలని ఏఎస్పీ రాజేశ్‌మీనా సూచించారు. శనివారం సాయంత్రం నిర్మల్ శివారులోని గండి రామన్న ఆలయం వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ చలాన్లను వసూలు చేశారు. రోడ్డు భద్రత నిబంధనలను వాహనదారులకు వివరించారు. రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్సై లింబాద్రి తదితరులు ఉన్నారు.

సీఎండీని కలిసిన నాయకులు



వరుణ్‌రెడ్డితో నాయకులు

కుభీర్: మండలకేంద్రంలో 133కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు, తదితర విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ మండల నాయకులు శనివారం వరంగల్‌లో ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డిని కలిసి విన్నవించారు. విద్యుత్ ప్రమాదంలో చనిపోయిన బాధిత కుటుంబాలకు పరిహారం, డీడీలు చెల్లించి ఎదురుచూస్తున్న వారికి స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు అందించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, నాయకులు తూము రాజేశ్వర్, బెల్లాల గంగయ్య తదితరులున్నారు.

సప్తాహం ప్రారంభం

ముథోల్: మండలంలోని చించాల హనుమాన్ ఆలయ ఆవరణలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్తాహం ప్రారంభించారు. ఈకార్యక్రమం ఏడు రోజులు కొనసాగుతుందని గ్రామకమిటీ సభ్యులు తెలిపారు. రోజు ఉదయం, సాయంత్రం గతభజన, వివిధ గ్రామాల భక్తులు మరాఠి భజనలు, కీర్తనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఏడు రోజులు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు వెల్లడించారు. సప్తాహంలో భాగంగా పలువురు మహరాజ్‌లు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

సామాన్యుడి ఆయుధం ఓటుహక్కు



కడెంలో ర్యాలీ తీస్తున్న అధికారులు, నేతలు



ఖానాపూర్‌లో..



సోన్: సిద్దులకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు



కుభీర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు



లోకేశ్వరంలో ర్యాలీ తీస్తున్న తహసీల్దార్ మోతీరాం, సిబ్బంది, విద్యార్థులు

ప్రజాస్వామ్య దేశంలో సామాన్యుడి ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటువేయాలని పలువురు అధికారులు, నాయకులు పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలకేంద్రాల్లో ఓటు హక్కు ప్రాధాన్యతను వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రజలకు వివరిస్తూ ర్యాలీలు తీశారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. 18ఏళ్లు నిండినవారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని పలువురు సూచించారు. భైంసా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ రాజేశ్ కుమార్, ఉద్యోగులు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. – సాక్షి నెట్‌వర్క్



నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



సారంగాపూర్ ప్రభుత్వ కళాశాలలో..



సర్పాపూర్(జి)లో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఈఓ కిషన్ రావు



ముథోల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



కుంటాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



లక్ష్మణచాందలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



భైంసారూరల్: మహాగాంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



భైంసాలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్



తానూరులో అవగాహన ర్యాలీ తీస్తున్న అధికారులు, విద్యార్థులు

ఖేల్ భారత్ క్రీడోత్సవాలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలో ఏబీవీపీ నిర్మల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేల్ భారత్ క్రీడోత్సవాలు మూడోరోజుకు చేరాయి. ఇందులో భాగంగా శనివారం ఎస్ఎస్ఆర్ కళాశాల మైదానంలో రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఎస్ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్, నాయకులు శశి, చంద్రగిరి శివకుమార్, ఆకాశ్, వంశీ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం నిర్మల్‌లోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడారు. ఎన్నికల వేళ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుడిపల్లి శ్రావణ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీగాదె విలాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అయ్యన్నగారి రాజేందర్, పలువురు నాయకులు రచన, మల్లేశ్ పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు

నిర్మల్‌టౌన్: నిర్మల్ రవాణాశాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని.. ఆర్టీఏ ఏజెంట్ వ్యవస్థపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు స్పందన దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఇసాక్‌అలీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాహనాల క్రయ, విక్రయాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ప్రచారం చేస్తున్నా.. నిర్మల్‌లో మాత్రం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఓ కారు ఓనర్ ఫొటో, సంతకాలు లేకుండా వేరే జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేసిన విషయమై ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

దశలవారీగా అభివృద్ధి చేస్తా

- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



విరాపూర్‌లో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

కుంటాల: దశలవారీగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని విఠాపూర్ నుంచి ఓలా వరకు ఫార్మేషన్ రోడ్డుపై ఎంఆర్ఆర్ (మేజర్ రూరల్ రోడ్స్) కింద రూ.99లక్షలతో నిర్మించే కల్వర్టులు, కుంటాల గజ్జలమ్మ ఆలయ ఆవరణలో రూ.5లక్షలతో రీడింగ్ రూమ్, రూ.25 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు శనివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు రోడ్లు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. జొన్నల కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని.. ఎకరాకు 21 క్వింటాళ్ల పంటను రైతుల నుంచి కొనేలా ప్రభుత్వంతో చర్చిస్తామని వివరించారు. అనంతరం గజ్జలమ్మ ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, మాజీ ఎంపీపీలు ఆప్క గజ్జారాం యాదవ్, భోజారాం పటేల్, జీవి రమణారావు, పీఆర్ ఏఈ గౌరీశ్, నాయకులు పిప్పెర వెంగళరావు, జుట్టు మహేందర్, శేఖర్‌రావు, దేవదాస్, గల్లాపురం రమేష్, పసుల నవీన్, పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అతిగా ఫోన్ వినియోగించొద్దు



సీఐని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నిర్మల్‌టౌన్: స్మార్ట్‌ఫోన్‌ను అతిగా వినియోగించకుండా అవసరం మేరకే వాడాలని స్పెషల్ బ్రాంచ్ సీఐ వెంకటరమణారావు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్మల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. 'సే నో టు డ్రగ్స్'అంటూ నినాదాలు తీశారు. గంజాయి, నల్ల మందు, మత్తు పదార్థాలు వినియోగిస్తే ఆరోగ్యం దెబ్బతింటుందని వివరించారు. వాట్సాప్ ,ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి సోషల్ మీడియాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం మీరు మల్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐని సన్మానించారు. నిర్మల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్, సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ లక్ష్మీనారాయణగౌడ్, రాఘవులు, రాజేశ్వర్ రెడ్డి, వేణుగోపాలస్వామి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ రామారావు

నిర్మల్‌రూరల్: పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అంటే భయం వీడి.. ప్రతిరోజు శ్రద్ధగా చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని డీఈఓ రామారావు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని కస్బా హైస్కూల్, కేజీబీవీ అర్బన్ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పదోతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల వేళ పౌష్టికాహారం తీసుకుంటూ ధ్యానం అలవాటు చేయాలని సూచించారు. ఎక్కువగా మాక్‌టెస్టులు రాస్తే భయం తొలగిపోతుందని వివరించారు. అనంతరం కేజీబీవీ స్టోర్ రూము, వంటగది, సరుకుల నాణ్యత, పరిసరాలు పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు విలువను వివరించి..గణతంత్ర దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వరరావు, హెచ్ఎం పద్మ, కేజీబీవీ సమన్వయకర్త కరుణ, ఎస్ఓ సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భిక్షమెత్తి.. నిరసన తెలిపి..!



భిక్షాటన చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

భైంసాటౌన్: స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలంటూ డిగ్రీ కళాశాల విద్యార్థులు భైంసా పట్టణంలో శనివారం నిరసన తెలిపారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దుకాణాల్లో భిక్షాటన చేశారు. ఈసందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో బకాయిలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.

కుభీర్: ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలనే డిమాండ్‌తో మండలకేంద్రంలోని వివేకానంద, తపస్వీ రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు రోడ్డుపై రాస్తారోకో చేశారు. మూడేళ్లుగా ఇబ్బందిపడుతున్నామని.. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు. అధ్యాపకులు సట్ల రవి, దత్తాత్రి, పోశెట్టి, మౌనిక, శ్రీకాంత్, రాజు, విజయ్, కె.శ్రీనివాస్ ఉన్నారు.

బెల్టులు, ఐడెంటీ కార్డులు అందజేత

సారంగపూర్: మండలంలోని జామ్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులకు అక్కడే పని చేస్తున్న ఉపాధ్యాయులు టై,బెల్టులను అందించారు. హెచ్ఎంవిజయ్‌కుమార్, నోడల్ అధికారి జనార్దన్, ఎంఈఓ మధుసూదన్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

భైంసారూరల్: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని వానల్‌పాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 63 మంది విద్యార్థులకు శనివారం అక్కడే పని చేస్తున్న ఉపాధ్యాయుడు కె.రమేశ్ రూ.ఆరు వేల విలువైన బెల్టులు, ఐడెంటీ కార్డులు అందించా రు. హెచ్ఎం పసుల గంగాధర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గణపతి, శేఖర్‌వర్మ, జలపతిరెడ్డి, అమిత్ నాయక్, మాలతి కాసిరెడ్డి ఉన్నారు.

కుంటాల: గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలోని 65మంది విద్యార్థులకు వీడీసీ సభ్యులు శనివారం రూ.ఐదు వేల విలువైన టై,బెల్టులు పంపిణీ చేశారు. హెచ్ఎం. చంద్రశేఖర్ రావు, వీడీసీ చైర్మన్ పసుల సాయన్న, కోశాధికారి ప్యాట్ల రజనీకాంత్, సభ్యులు రాజేశ్వర్, దిగంబర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయకపోడ్ మండల కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

లోకేశ్వరం: మండలకేంద్రంలోని తమ సంఘ భవనంలో ఆదివాసీ నాయకపోడ్ మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం మండలాధ్యక్షుడిగా రాజేశ్వర్, గౌరవాధ్యక్షుడిగా గంజాల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా కొండూర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జగదీశ్, గంగాసాయి, కోశాధికారిగా గంగాధర్, సంయుక్త కార్యదర్శి భోజన్న, రాములు, భోజన్న, సంస్కృతి కార్యదర్శులుగా భాస్కర్, పోతన్న, కార్యవర్గ సభ్యులుగా ఆకుల భూమేశ్, మల్లేశ్, నరేశ్, సాయన్న, భీమన్న, రాజేశ్వర్, మురళి, సాయన్న, సలహాదారులగా భూమేశ్, ముత్యం, లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా సాయన్న, శివన్న, యోగిలను ఎన్నుకున్నారు.

వాడీవేడిగా చివరి సర్వసభ్య సమావేశం

- నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్ రద్దు చేస్తూ తీర్మానం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం చివరి సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని కార్యాలయం గేటు వద్దే మంజులాపూర్, తల్వేద గ్రామాల రైతులు కలిసి తమ గ్రామాల సరిహద్దులో ఉన్న ఇండస్ట్రీయల్ ఏరియాలను తొలగించాలని లేదా మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేయాలని విన్నవించారు. రైతులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ సమావేశంలో ఎజెండాను ప్రవేశపెట్టారు. కౌన్సిలర్లు తమ వార్డుల సమస్యలను వినిపించారు. దీంతో కొద్దిసేపు కౌన్సిలర్లు, చైర్మన్ ఈశ్వర్ మధ్య వాడీవేడిగా చర్చలు సాగాయి.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. పట్టణ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూనే ఉన్నానని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మాస్టర్‌ప్లాన్ విషయంలో వచ్చిన 591 వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్ జీవో 220 రద్దు చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం కౌన్సిల్ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

చైర్మన్, కౌన్సిలర్ మధ్య వాగ్వాదం

మున్సిపల్ సరసభ్య సమావేశంలో చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్ రాజేందర్ మధ్య వాగ్వాదం నెలకొంది. ఐదేళ్లలో పట్టణాన్ని అభివృద్ధి చేయకుండా భ్రష్టుపట్టించారని కౌన్సిలర్ విమర్శించారు. అమృత్ పథకాన్ని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకోగా ఎమ్మెల్యే చొరవతో గొడవ సద్దుమణిగింది.

ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలి



వందనం స్వీకరిస్తున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్

భైంసారూరల్: పోలీసులు మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి ప్రజాసమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ అన్నారు. శనివారం భైంసారూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఏఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. శాంతిభద్రతలను పరిరక్షించాలని పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీగా.. నేరస్తులతో కఠినంగా ఉండాలని అన్నారు. భైంసా మండలం మీదుగా ఉన్న ప్రధాన రహదారులపై నిఘా ఉంచాలని సూచించారు. అంతకుముందు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఆయన వెంట సీఐ నైలు, ఎస్సై మాలిక్, పోలీసులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

30న వేలం

కడెం: మండలంలోని దిల్దానగర్ సమీపంలోని శ్రీ అక్కకొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను వచ్చే నెలలో నిర్వహించనున్నారు. ఈమేరకు ఆలయ పరిసరాల్లో లడ్డూ ప్రసాదం, పులిహోర, కొబ్బరికాయలు విక్రయించుకునేందుకు ఈనెల 30న టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మణ్ ఓ ప్రకటనలో తె లిపారు. టెండర్ దక్కించుకున్నవారు సగం డబ్బులను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు

కుంటాల: ఆయిల్‌పాం సాగుతో లాభాలు ఉంటాయని ప్రీయూనిక్ ప్రైవేట్ ఇండియా జిల్లా క్రాఫ్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఓలా రైతువేదికలో వ్యవసాయ, ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో రైతులకు సాగు విధానం వివరించారు. వైఎస్సార్ డివిజన్ ఏరియా మేనేజర్ శేఖర్, క్లస్టర్ అధికారి శ్రీనివాస్, రైతులు శరత్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సదాశివ్‌పటేల్, సాయన్న, భూమన్న, నర్సయ్య, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్‌వోగా పద్మ

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని అంగన్‌వాడీ టీచర్ పద్మ ఉత్తమ బీఎల్‌వోగా పురస్కారం అందుకున్నారు. శనివారం ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్‌లో పద్మను కలెక్టర్ అభిలాష అభినవ్, డీఆర్డీవో విజయలక్ష్మి సత్కరించారు.

కుటుంబసభ్యులకు అప్పగింత

ముథోల్: ఇంట్లోంచి చెప్పకుండా వెళ్లిన మహిళను పోలీసులు వెతికి పట్టుకొని కుటుంబీకులకు అప్పగించిన ఘటన ముథోల్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సంజీవ్ వివరాల ప్రకారం.. మండలంలోని బోరిగాంకు చెందిన ఎండల లలిత అనే వివాహిత తన భర్త చిన్ననర్సయ్యతో గొడవపడి శుక్రవారం ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధుమిత్రుల ఇళ్లు, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న ఎస్సై.. సాంకేతిక పరిజ్ఞానంతో ఆమె ఫోన్ నిజామాబాద్ జిల్లా ఫకీరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకున్నారు. సిబ్బంది ఆమెను తీసుకొచ్చి శనివారం కుటుంబసభ్యులకు అప్పగించారు.

సన్మానం

కుభీర్: కుభీర్‌కు చెందిన రెడిశెట్టి సంతోష్ ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. శనివారం ఆయనను విఠలేశ్వర ఆలయంలో కమిటీ సభ్యులు పెంటాజీ, వెంకటస్వామి, రాజన్న, వాసు, హన్మండ్లు సన్మానించారు.